చెన్నాపురం పాఠశాలకు సీసీ కెమెరాలు వితరణ

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని చెన్నాపురంలోని ఎం.పి.యు.పి పాఠశాలకు గ్రామానికి చెందిన టి.శ్రీనివాసరావు సోమవారం సి.సి కెమెరాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి, యు.శాంతారావు, శ్రీనివాస రావుకు అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మండలంలోని బాడాంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విధ్యార్ధులతో మాట్లాడుతూ 100రోజుల మాస్టర్ ప్లాన్ గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ మహిళలు పాల్గొన్నారు.

కార్గో ఎయిర్ పోర్ట్‌కి..

సెంటు భూమిని కూడా ఇచ్చే ప్రసక్తే లేదు..

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ఉద్దాన ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం పాలకుల ప్రయత్నాన్ని అడ్డుకుంటామని.. దానికై సెంటు భూమి కూడా ఇచ్చే ప్రసక్తే లేదని పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం మండలం వంకులూరు గ్రామం కమ్యూనిటీ భవనంలో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి జోగి అప్పారావు ఏర్పాటు చేసిన సమావేశంలో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు కొమర వాసు మాట్లాడుతూ ఇటీవల వజ్రపుకొత్తూరు తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వరరావు ,పలాస ఆర్.డి.ఓ జి.వెంకటేష్ రావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలను కార్గో ఎయిర్ పోర్ట్ బాధిత రైతులు తరుపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పచ్చని ఉద్దానం పల్లెల్లో గత 14 నెలలుగా కార్గో ఎయిర్ పోర్టు వద్దని మా పచ్చని పంట భూములను ప్రభుత్వంకు ఇచ్చేది లేదని పోరాటం చేస్తున్నా సరే రైతుల యొక్క ఆవేదనను అర్థం చేసికోకుండా ఇంకా మమ్మల్ని రెచ్చగొట్టడం సరైందని కాదని భావిస్తున్నామన్నారు..అధికారులుగా ఉన్న జిల్లా కలెక్టర్ ,పలాస ఆర్.డి.ఓ ,మందస ఎమ్. ఆర్.ఓ,వజ్రపుకొత్తూరు ఎమ్. ఆర్.ఓ , స్థానిక సచివాలయం అధికారులకు మరియు వి.ఆర్.ఓ లకు బాధితులు తరుపున రైతులతో నేరుగా కలసి కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణం మాకొద్దని,ఒక్క సెంట్ భూమి కూడా ఇచ్చేది లేదని వినతిపత్రం ద్వారా మీకు సమర్పించామని వాస్తవాన్ని మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు.. భూములు ఇవ్వమని బాధిత రైతులు పోరాటం చేస్తుంటే అధికారులుగా ఉన్న మీరేమో మార్కెట్ కన్నా రెట్టింపు ధరలు ఇస్తామనడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.పలాస ఆర్.డి.ఓ జి.వెంకటేశ్వరరావు,మండల రెవిన్యూ అధికారులు ఇప్పటికే మా బాధిత గ్రామాల్లో పర్యటించిన గ్రామసభల్లో రైతులు ఎవన్మంది ముక్తకంఠంతో మేము భూములు ఇవ్వడం లేదని చెప్పారు.ఈ విషయాన్ని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ గా ఉన్న మీకు ఈరోజు సమావేశం ద్వారా మరోసారి గుర్తు చేస్తున్నాము.దయచేసి ప్రభుత్వం నుంచి ప్యాకేజి లు కానీ డబ్బులు కానీ ఉద్యోగాలు మాకు అవసరం లేదని స్పష్టం చేస్తున్నాము..మాకు మా స్థిరాస్తి భూములు కన్నా మరేదీ ఎక్కువ కాదని గుర్తు చేస్తున్నాము.మాకు మా ప్రాంతంకి అభివృద్ధి చెయ్యాలనికుంటే మేము పండిస్తున్న పంటలకు సరైన గిట్టుబాటు కల్పించి కొబ్బరి జీడీ పనస మునగ మామిడి పంటలకు సంబంధించిన ఫ్యాక్టరీ లని ఏర్పాటు చేయాలని కోరారు..ఈ సమావేశంలో లండ రామస్వామి, గుంటు రామారావు, గుంటు లోకనాథం, గుంటు జోగారావు, లండ చక్రపాణి, గుంటు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

జీతాలు అందక.. గిరిజన ఆశ్రమ సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయులు అవస్థలు

విశాలాంధ్ర - మందస : రాష్ట్రంలో గిరిజన సంక్షేమ విద్యాశాఖ పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బందికి ప్రభుత్వం ప్రతినెల సకాలంలో జీతాలు చెల్లించకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా పరిషత్ మండల పరిషత్ పరిధిలో ఉన్న బోధన బోధనేతర ఉద్యోగులకు ప్రతినెల మొదటి వారంలో జీతాలు చెల్లింపులు ప్రభుత్వం చేస్తుందని ఇదే ఉద్యోగ వృత్తిని నిర్వహిస్తున్న తమకు జీతాలు ప్రతినెల మొదటి వారంలో చెల్లించకుండా ప్రభుత్వం తారతమ్యం చూపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు దీనివల్ల కుటుంబాలతో జీవనం సాగించాలన్న అప్పులు ఇచ్చిన యజమానులకు వడ్డీ సొమ్ము సకాలంలో చెల్లించలేక వడ్డీలు పెరిగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు సకాలంలో జీతాలు అందక కుటుంబ అవసరాలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం వచ్చి నా ఇంతవరకు తమకు ప్రభుత్వం జీతాలు చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం తమ పట్ల సానుకూల దృక్పథాన్ని చూపాలని వారు కోరారు..

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా మురళీ ప్రకాష్

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం పెద్ద కర్రీవాని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పని చేస్తున్న డాక్టర్ ఎం.మురళీ ప్రకాష్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా మరోసారి ఎంపికైనారు.ఈ మేరకు ఆదివారం మెళియా పుట్టుగ మండలం చాపరలో జరిగిన 41వ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన్ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఆయన్ను కవిటి మండలంలో పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర - నందిగాం : మండలం లఖిదాసుపురం జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఇటీవల జరిగిన నియోజకవర్గస్థాయి గ్రిగ్స్ పోటీలలో సత్తా చాటిన పెద్దతామరాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకి చెందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు బమ్మిడి నాగ మునేష్, ఉపాధ్యాయులు సోమవారం అభి నందించారు. పాఠశాలకి చెందిన వనమాల ఢిల్లేశ్వరి 800 మీ. పరుగు పందెంలోను, ట్రిపుల్ జంప్ ను ప్రథమ స్థానం, మాదు కేశవరావు 800 మీ.ల పరుగు పందెంలో ద్వితీయస్థానం, జీరు జశ్వంత్ ట్రిపుల్ జంప్, హైజంప్ లలో ద్వితీయ స్థానాలు, మండల అఖిల్ హైజంప్ తృతీయ స్థానం సాధించారు.

శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే బగ్గు దంపతులు

విశాలాంధ్ర - నరసన్నపేట : శ్రీ కాళహస్తిలో స్వయంభువుగా వెలసిన శ్రీ జ్ఞానప్రసూనాంబ సహిత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి, ఆయన సతీమణి, బగ్గు సుగుణమ్మ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ఈ ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేకంగా పూజలు, అభిషేకములు చేసి, స్వామివారి తీర్థ, ప్రసాదాలను ఎమ్మెల్యే, రమణమూర్తి దంపతులకు అందచేశారు. అనంతరం ఆలయానికి చెందిన వేద పండితులు ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి దంపతులకు వేద మంత్రాలతో ఆశీర్వచనములు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయులు, బగ్గు సునీల్ దంపతులు, పారశిల్లి పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి, డబ్బీరు కిషోర్ చంద్ పట్నాయిక్ పాల్గొన్నారు.

ఘనంగా సురేష్ జన్మదిన వేడుకలు...

రక్తదానం, అన్నదానం నిర్వహించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - లావేరు : రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని లావేరు మండలం తహశీల్దారు జిఎల్ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. లావేరు మండల కేంద్రంలో ఎచ్చెర్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ముప్పిడి సురేష్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ఐ టీడీపీ కన్వీనర్ కె.రమణబాబు ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని జ్యోతి వెలిగించి ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో 22 మంది రక్తదానం చేయగా, 100 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 21 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు వైద్యులు తెలిపారు. దీంతోపాటు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరమవుతుందని, దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. రక్తదాన శిబిరానికి రక్తదానం చేసేందుకు యువకులు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా మహిళా కార్యదర్శి ముప్పిడి సుజాత, ఎంపీడీవో పి.వెంకటరాజు, రెడ్ క్రాస్ ప్రతినిధులు పి చైతన్యకుమార్, శంకర్ ఫౌండేషన్ ప్రతినిధి సాయికుమార్ మరియు తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇండిగో విమానాల రద్దుతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు

విఫలం చెందిన కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర - నరసన్నపేట : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు విఫలం చెందారని, ఇండిగో విమానాల రద్దుతో ప్రయాణీకులు గత మూడు రోజుల నుండి తీవ్రంగా ఇబ్బందులకు గురౌతున్నారని, పోలాకి జెడ్పీటీసి, డా.ధర్మాన కృష్ణచైతన్య విమర్శించారు. సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ ఇండిగో విమానాల రద్దుకు కేంద్ర మంత్రి, రామ్మోహన్‌నాయుడు తన పదవికి రాజీనామా చేయాలని కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. అలాగే సుప్రీంకోర్టు ఈ సమస్యను సుమోటోగా విచారణకు స్వీకరించిందని, ఎయిర్‌పోర్టుల్లో గత మూడురోజుల నుండి పడిగాపులు కాస్తున్న ప్రయాణీకుల గూర్చి మౌనం వహించటం తగదన్నారు. వైసిపి అధినేత, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక విమానాల్లో ప్రయాణించకుండా డిజిసిఏ నుండి అనుమతులు రాకుండా అడ్డుకుంటున్న రామ్మోహన్‌నాయుడు, ఇండిగో సమస్యపై దృష్టి సారించటంలేదన్నారు. దేశవ్యాప్తంగా ఇండిగో విమానాల రద్దుపై ప్రయాణీకుల నుండి ఆందోళన వ్యక్తం చేస్తున్నా, రామ్మోహన్‌నాయుడు ఒక్క ఎయిర్ పోర్టును కూడా సందర్శించలేదని విమర్శించారు. త్వరితగతిన ఇండిగో సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

యువకుడు అనుమానస్పద మృతి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం తాటిపర్తి పంచాయతీ గోపాలపురం గ్రామానికి చెందిన మన్యాల సాయి (24) నరసన్నపేట మండలం చోడవరం గ్రామ సమీపంలో వంశధార కాలువులో పడి అనుమానస్పదంగా మృతి చెందాడు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు మృతుడు సాయి గొర్రెల వ్యాపార నిమిత్తం ఆదివారం సాయంత్రం ఇంటినుంచి చోడవరంకు చెందిన పలువురు గొర్రెల వ్యాపారుల నుంచి డబ్బులు రావాల్సి ఉండగా వసూళ్ల కోసం వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు మన్యాల అప్పన్న, సావిత్రమ్మలతో, బంధువులు, గ్రామస్థులు ఆందోళన గురయ్యారు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని పోలీసుల సమక్షంలో మృతదేహన్ని బయటకు తీసుకువచ్చారు. వృద్ధుల్కెన తల్లిదండ్రులు గొర్రెలు కాసుకొని జీవనం సాగిస్తున్నారు. చేతికందిన కుమారుడు మృతి చెందాడని వార్త తెలుసుకొని కన్నీరు మున్నీరు అయ్యారు.మృతుడుకి తల్లిదండ్రులతో పాటు తమ్ముడు చరణ్‌లు ఉన్నాడు. అందరిలో కలిసిమెలిసి సంతోషంగా ఉండే సాయి మృతి చెందాడన్న విషయం తెలియటంలో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి.

ఉచిత నేత్ర వైద్య శిబిరం ప్రారంభించిన ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ

విశాలాంధ్ర - పలాస : పలాస మండలం గరుడఖండి లో సోమవారం విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ప్రధానకార్యదర్శి పీరుకట్ల విఠల్ రావు, బీసీ సెల్ అధ్యక్షుడు యవ్వారి మోహనరావు మాస్టర్, పలాస మున్సిపాలిటీ 31 వ వార్డు ఇంచార్జి కొరికాన శంకర్ రావు,స్థానిక సర్పంచ్‌తో కలిసి ప్రారంభించారు. ఇక్కడ ప్రాథమిక పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కూన అరుణ కుమారి కోరారు. ఈ కార్యక్రమంలో గరుడఖండి మాజీ సర్పంచ్ శాసుమాన రామారావు, తెలుగుదేశం నాయకులు శాసుమాన చంద్రమౌళి, శాసుమన సంతోష్, నాని,ఇచ్చాపురం సీతారాం, శాసుమాన హేమచౌదరి, ఏదల్ల నాయకరావు, సత్యవతి, బుర్లే కృష్ణంరాజు, పాపారావు, కుర్మారావు, సామంతు సూర్యనారాయణ, సామంతు కేశవరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు మూడో ఏడాది అందిన ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కొత్తూరు : తండ్రి రామూర్తి నాయుడు జ్యపాకర్థం.. భూర్లే వితరణ. విశాలాంధ్ర కొత్తూరు.. మండలం మెట్టూరు బిట్ 2 ప్రాథమికొన్నత పాఠ శాల అభివృద్ధి కి కృష్మా పురం (మెట్టూరు బిట్ 1) గ్రామ యువ నేత భూర్లే శ్రీనివాస్‌రావు తన తండ్రి మాజీ సర్పంచ్ భూర్లే రామమూర్తి నాయుడు జపకార్థం పదివేలు రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు హెచ్చి. ఏం.రమణకు నగదుగా ఈ సహాయాన్ని భూర్లే అందజేశారు గత మూడు సంత్స రాలుగా తన తండ్రి జ్ఞపకార్థం ఈ పాఠశాల కు యేటా పది వేలు రూపాయలను పాఠశాల అభివృద్ధికి వితరణ చేస్తున్నాట్లు హెచ్చి. ఏంరమణ మీడియాకు తెలిపారు.

ఇరువు పారిశుధ్యకార్మికులు కొట్లాట ఒకరికి గాయాలు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మేజరు పంచాయతీ కోటబొమ్మాళిలో పారిశుద్య కార్మికులుగా పని చేస్తున్న ఇరువురు స్థానిక పాతబస్టాండ్ సమీపంలో సోమవారం కొట్లాటకు దిగారు. దాని ఫలితంగా హోడ్కోకాలనికి చెందిన పడాల తులసిరావు తీవ్రంగా గాయాలు పాలయ్యాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించగా అక్కడ ప్రధమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించినట్లు వైద్యులు తెలిపారు.

చిన్నారుల విద్య, భద్రతపై జాగృతి



విశాలాంధ్ర - కవిటి : చిన్నారి విద్య,భద్రతపై జాగృతి కల్పించేందుకు ముఖ్య కూడళ్లలో కుడ్య చిత్రాలను వేయిస్తున్నట్టు ఐసీడీఎస్ ఇచ్ఛాపురం రూరల్ సీడీపీవో ఎం.రాజేశ్వరి తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాలలు,కళాశాలలు, బస్టాండ్ గోడలపై "బేటీ బచావో-బేటీ పడావో" సందేశంతో పాటు 18 ఏళ్లు నిండకుండానే అమ్మాయిలకు పెళ్లి చేయడం నేరమని చిత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు ఆమె తెలిపారు.

యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్‌గా జానకిరావు

విశాలాంధ్ర - కవిటి : యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటి మెంబర్గా చిన్న కర్రివాని పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా పని చేస్తున్న జి.జానకి రావును ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం మెళియాపుట్టుగ మండలం చాపరలో జరిగిన యూటీఎఫ్ సమావేశంలో ఆయన్ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మండలంలో పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

పలాస జిల్లా కేంద్రం ఏర్పాటుకై రౌండ్ టేబుల్ సమావేశం

సాధన కమిటీ కార్యాచరణ కన్వీనర్‌గా దువ్వాడ(బాబా)

విశాలాంధ్ర - పలాస : పలాస కేంద్రంగా నూతన జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం ప్రముఖ వైద్యులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వర రావు అధ్యక్షతన సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఇటీవల కొత్త జిల్లాల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం బహిర్గతపరచిన తర్వాత ఈ డిమాండ్ మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పలాస కేంద్రంగా జిల్లా ఏర్పడుతుందని అందరూ ఆశించినా సాధ్యపడకపోయేసరికి ఈ ప్రాంతంలోని ప్రజలలో నిరసన వ్యక్తం అయింది.ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో మళ్లీ కొత్త జిల్లాల అంశం తెరపైకి వచ్చిన తర్వాత పలాస జిల్లా ఏర్పడుతుందని అందరూ ఆశించారు. తీరా ప్రభుత్వం ప్రకటించే జాబితాలో పలాస జిల్లా పేరు లేకపోయేసరికి ఈ ప్రాంత వాసులు నిరాశ చెంది.. నేడు నూతన జిల్లా కోసం పోరాటానికి సిద్ధపడుతున్నారు. పలాస కేంద్రంగా జిల్లాను ప్రకటించాలని కోరుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా ఒకే వేదికపైకి వచ్చి ఉద్యమించడానికి సిద్ధపడ్డారు. 13 జిల్లాల నుంచి 26 జిల్లాలుగా ఏర్పాటు అయిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక అదనంగా మరో ఐదు జిల్లాలను నూతనంగా ఏర్పాటు చేస్తామని ప్రతిపాదన వచ్చినప్పుడు అందులో మొట్టమొదటిది పలాస కేంద్రంగా జిల్లాగా ఉండేదని, తరువాత పలాసను పక్కన పెట్టడం వల్ల తీరని అన్యాయానికి గురయ్యామని ఈ ప్రాంతీయులు అభిప్రాయపడ్డారు.

పలాస జిల్లా డిమాండ్ జేఏసీ కన్వీనర్ గా దువ్వాడ శ్రీధర్ (బాబా)

ఈ ఉద్యమానికి జేఏసీ కన్వీనర్‌గా న్యాయవాది దువ్వాడ శ్రీధర్(బాబా) పేరును డాక్టర్ జీవితేశ్వరరావు ప్రతిపాదించగా సభ్యులు కరతాళ ధ్వనుల మధ్య ఆమోదిస్తూ హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కణితి రవి తేశ్వరరావు తంగుడు వీర్రాజు సిపిఐ నేత చాపల సుందర్ లాల్ బిజెపి నేత పాలవలస వైకుంఠ రావు ఐజెయు కార్యవర్గ సభ్యులు డి. మహరణ, ప్రజాకవి గాయకుడు ఉత్తమ వినోద్ కుమార్ నాయక్ డి ప్రేమ్ నాయుడు వి కృష్ణ ప్రసాద్ న్యాయవాది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కమిటీ పూర్తి స్థాయిలో ఏర్పడి తదుపరి కార్యాచరణ చేపట్టేందుకు త్వరలో సమావేశం కానున్నట్లు కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ బాబా ప్రకటించారు.

దుర్గమ్మ ఆలయం వద్ద భవానీలు వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో వెలసియున్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో 40 మంది భవానీలు 41 రోజులు దీక్షలు చేస్తున్న సందర్భంగా సోమవారం ఆలయ ప్రాంగణంలో వేలమంది భక్తులకు అన్న ప్రసాదం కల్పించినట్లు టంకాల శ్రీరాములు గురు భవాని రాజుగురు భవాని విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా గురు భవాని మాట్లాడుతూ ఈనెల డిసెంబర్ 13వ తేదీన 41 మంది భవానీ భక్తులు ఇరుముడితో విజయవాడ బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు కన్యాకుమారి రామేశ్వరం గోల్డెన్ టెంపుల్ తిరుపతి తిరుమల తదితర క్షేత్రాలనుకు వెళ్తున్నట్లు తెలిపారు.

సోంపేటలో భారీ చోరీ..30 తులాల బంగారం, లక్ష రూపాయల నగదు మాయం



విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణం నడిబొడ్డున ఆదివారం అర్ధరాత్రి ఒక ఇంట్లో భారీ చోరీ జరిగింది. ఇంట్లో మనుషులు లేని సమయం గ్రహించి దొంగలు పడ్డారు. ఇంటి లోపల బీరువాలో దాచుకున్న 30 తులాల బంగారంతో పాటు లక్ష రూపాయలు నగదును దొంగలు దోచుకుపోయారు. సోమవారం ఉదయం ఇంటికి చేరుకున్న కుటుంబం పరిస్థితిని గమనించి ఒక్కసారిగా షాక్ అయ్యారు. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే రంగంలోకి దిగి దర్యాప్తు మొదలుపెట్టారు. క్లూస్ టీం కూడా చేరుకొని క్షుణ్ణంగా వేలిముద్రలను పరిశీలిస్తూ వుంది. పట్టణంలో ఇంతటి భారీ చోరీ సంచలనంగా మారింది. చాలా రోజుల తర్వాత పెద్ద ఎత్తున బంగారం, నగదు దోచుకుపోవడం పట్ల పట్టణంలో సర్వత్ర చర్చనీయాంశం అయింది. పట్టణంలోని కోర్టు పేట వీధిలో నివాసం ఉంటున్న తంగుడు మనోజ్ ఇంట్లో చోటు చేసుకున్న ఈ చోరీ ఘటనపై బాధితులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం ఉదయం పట్టణంలోని ఒక ఫంక్షన్కు హాజరైన మనోజ్ కుటుంబం మధ్యాహ్నం కుటుంబంతో కలిసి బరంపురంలో మరో ఫంక్షన్కు వెళ్లి రాత్రి వేళ బైకుపై తిరిగి వస్తుండగా ఇచ్ఛాపురం వద్ద హైవేపై ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కిందపడి మనోజ్ గాయాల పాలయ్యాడు. అక్కడ్నుంచి మెల్లగా సోంపేట చేరుకున్న మనోజ్ కుటుంబం మనోజ్ లో పరిస్థితి కాస్త భిన్నంగా ఉన్నట్లు గమనించారు. అప్పుడే జరిగిన విషయం మర్చిపోవడం, తత్తర పాటుగా మాట్లాడటం గమనించిన మనోజ్ భార్య కంగారు పడింది. వెంటనే మనోజ్ స్నేహితునికి ఫోన్ చేయడంతో అతను వెంటనే ఆర్ఎంపీ వైద్యుడిని తీసుకొని ఇంటి వద్దకు చేరుకున్నాడు. అలాగే మనోజ్ సోదరుడు తంగుడు శ్రీనుకు కూడా సమాచారం తెలియడంతో అతడు కూడా ఇంటి వద్దకు చేరుకొని చికిత్స అనంతరం మనోజ్ కుటుంబాన్ని తనతో పాటు వాళ్ళ ఇంటికి రాత్రి వేళ తీసుకువెళ్లాడు. సోమవారం ఉదయం పిల్లల్ని స్కూలుకు బయలుదేరించేందుకు సొంత ఇంటి వద్దకు చేరుకోగానే మనోజ్ కుటుంబం షాక్ గురైంది. ఇంటి గేటుకు వేసిన తాళం బదులుగా వేరొక తాళం వేసి ఉండడంతో అప్పుడే అనుమానం మొదలై తీవ్రంగా కంగారుకు గురయ్యారు. గేటు తాళం బద్దలు కొట్టి ఇంటి లోపలికి వెళ్ళి బీరువా తెరిచేసరికి అందులో దాచిన 30 తులాల బంగారం 1లక్ష 3 వేల రూపాయల నగదు మాయం కావడంతో మనోజ్ కుటుంబం ఒక్కసారిగా షాకుకు గురయ్యారు. విషయాన్ని తన సోదరుడు శ్రీనుకు పిలిపించి వివరిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

స్మార్ట్‌గా దొంగతనం : మనోజ్ ఇంట్లో జరిగిన దొంగతనం గమనిస్తే బీరువా తాళాలు దాచిన స్థానంలోనే తిరిగి పెట్టడం గమనార్హం. బీరువాలో సొత్తును నీటుగా దొంగిలించి ఎటువంటి చెందరమందర చేయ కుండా సున్నితంగా బంగారంతో పాటు నగదు దోచుకు పోవడం గమనార్హం. ముమ్మరంగా **పోలీసుల దర్యాప్తు:** ఫిర్యాదు అందుకున్న సోంపేట సీఐ మంగరాజు,ఎస్ఐ లోవరాజు, కంచిలి ఎస్సై పారినాయుడు, బారువ ఎస్సై హరిబాబు నాయుడు క్లూస్ టీమ్ తో కలిసి దర్యాప్తు ముమ్మరం చేశారు. అన్ని కోణాల నుంచి ఒక్కొక్కరిని విచారిస్తున్నారు. ఇదిలా ఉండగా పట్టణంలో ఇటువంటి భారీ చోరీ పట్ల సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతుంది.

తెలిసిన వారిపైనే అనుమానాలు : చోరీ జరిగిన తీరు గమనిస్తే ఇదంతా మనోజ్ కుటుంబంతో అనుబంధం ఉన్న వారి పనే అయి ఉంటుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బీరువాలో బంగారం పక్కనే వెండి వస్తువుల మూట కూడా ఉన్నప్పటికీ కనీసం దొంగలు దాని జోలికి వెళ్లలేదు. మరో రెండు మూడు రోజుల్లో చోరీకి సంబంధించి మిస్టరీ వీడే అవకాశాలు ఉన్నాయి.

విద్యార్థులకు ఇక 'ఉదయం పోషకాహారం'

ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - గార : ప్రభుత్వ పాఠ శాలలకు వచ్చే విద్యార్థుల ఉదయపు ఆకలిని తీర్చేందుకు అక్షయ పాత్ర ఫౌండేషన్ చేపట్టిన 'ఉదయం పోషకాహార కార్యక్రమం' అభినందనీయమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కొనియాడారు. సోమవారం కిష్టప్ప పేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చాలామంది పిల్లలు ఉదయం అల్పాహారం తినకుండా పాఠశాలకు వస్తున్నారని, వారి కోసం అక్షయ పాత్ర పౌష్టికాహారాన్ని అందించడం శుభపరిణామమని అన్నారు. అనంతరం స్వయంగా విద్యార్థులకు పోషకాహారాన్ని (చిరుధాన్యాలతో చేసిన చిక్కీలు, వేరుశెనగలు, ప్రోటీన్ బార్) పంపిణీ చేశారు. శ్రీకాకుళం, గార మండలాల్లోని దాదాపు 14 వేల మంది విద్యార్థులకు దీనివల్ల మేలు జరుగుతుంది. వారంలో 3 రోజులు (మంగళ, గురు, శనివారాల్లో) స్కూల్ అసెంబ్లీ తర్వాత ఈ ఆహారాన్ని అందిస్తారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస రావు, ఎం.ఈ.ఓలు నక్క రామకృష్?, మురళి కృష్ణ, హెచ్.ఎం సాయి సంధ్య, సర్పంచ్ సత్యవతి, అక్షయపాత్ర రీజినల్ మేనేజర్ రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రతిష్టను మంటగలిపిన కేంద్రమంత్రి : చింతాడ రవికుమార్



విశాలాంధ్ర - ఆమదాలవలస : జిల్లా ప్రజలు ఎంతో నమ్మకంతో కింజరాపు కుటుంబా నికి అధికారం కట్టబెడితే దేశ ప్రతిష్టను మంటగలిపే విధంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యవ హరించిన తీరుతో విమానయాన పాతాళానికి పడి పోయిందని వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ అన్నారు. సోమవారం తన కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మంత్రి తీరు ఉందని దీంతో జిల్లా ప్రతిష్ట తో పాటు ప్రపంచ దేశాల ముందు భారత ఖ్యాతి కూడా దిగజారిందని విమర్శించారు. డిజిసిఐ నిబంధనలతో ఎఫ్డిటిఎల్ రూల్స్ ను నవంబరు ఒకటి నుంచి పైలెట్ల రెస్ట్ విధా నం అమలు జరుగుతుందని తెలిసికూడా ఇండిగో యాజమాన్యంతో సమీక్షించకపోవడం చూస్తుంటే ఆ శాఖ పట్ల కనీస అవగాహన లేదని తెలుస్తుందన్నారు. విమానామంత్రి రీల్స్ పై ఉన్న శ్రద్ధ శాఖపై లేదని విమ ర్శించారు. ఇండిగో సంక్షోభంతో ప్రధానమంత్రి హై లెవెల్ మీటింగుకి సంబంధిత శాఖ మంత్రిని పిలవ కుండా సమీక్షించడం వారిని తెలుగుదేశం పార్టీని అగౌరపరిచినట్లు కాదా అని ప్రశ్నించారు. ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా, జిల్లా ప్రజలు కింజరాపు కుటుంబంపై పెట్టుకున్న ఆశలను నీరుగా చేరని ఆక్షేపించారు. ఇన్నేళ్లు పాటు పదవులు కల్పించినప్పటికీ జిల్లాకు ఒక్క ప్రాజెక్టు కూడా తెచ్చు కోలేని ఘనత ఆ కుటుంబానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్జ సరుబుజ్జిలి మండల నాయకులు ఉన్నారు.

ఎం జె పి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-సంతబొమ్మాలి:సంతబొమ్మాలి మండల కేంద్రంలో ఉన్న ఎంజేపి పాఠశాలను సంతబొమ్మాలి మండలం విద్యాశాఖ అధికారి జే. చిన్నవాడు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ రానున్న ఏడాది మార్చిలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని తెలియజేశారు. ప్రణాళిక ప్రకారం చదువుపై ద ృష్టి సారిస్తే మంచి మార్కులు సాధించే అవకాశం ఉందన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను శానిటేషన్ ను పరిశీలించారు. మరుగుదొడ్లు పరిశీలించి విద్యార్థులు ఆహారం, ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ నాగరాజును సూచించారు. ఆయనతోపాటు స్థానిక పాఠశాల పిడి జే. అశోక్, ఉపాధ్యాయులు రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

యువతకు సబ్సిడీపై రుణాలు మంజూరు చేయాలి

- రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము

విశాలాంధ్ర-రణస్థలం: రజక యువతి యువకులకు సబ్సిడీపై ప్రభుత్వం రుణాలు మంజూరు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము కోరారు. జిల్లా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లకు ఆయా కుల సంఘాల నాయకులతో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్ సత్యనారాయణ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గురజాపురం మాట్లాడుతూ రజకులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బాగా వెనకబడి ఉన్నారని కావున రజకులకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అవకాశాలు కల్పించాలని అలాగే జిల్లా అభివృద్ధి రజక కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ కార్యాలయాల్లో దోబీ పనులు కై దేవాలయాల్లో ఉద్యోగాలు కాంట్రాక్టర్లు రజకులకే కేటాయించాలని 50 సంవత్సరాలు నిండిన రజక వృత్తిదారులకు వ ృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని దేవాలయాల్లో ఆలయ కమిటీల్లో రజకులకు కమిటీ సభ్యులుగా కల్పించాలని జిల్లా కేంద్రంలో రజక సామాజిక భావనాన్ని ఏర్పాటు చేయాలని అలాగే రజక వ ృత్తిదారులకు మోపెడ్ వాహనాలను అందించాలని ఆదరణ త్రీపై ప్రభుత్వం అందిస్తున్న వృత్తి పనిముట్లు కొరకై నగదు రూపంలో ఆర్థిక సాయం అందించాలని రజక యువతి యువకులకు మోడ్రన్ యంత్రాలపై ధోబి శిక్షణ కల్పించాలని అలాగే రజకులు ఎంతో వెనుకబడి ఉన్నటువంటి సామాజిక వర్గం కావున రజకులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరుతూ తదితర సమస్యలపై ముఖ్య కార్యదర్శికి వినత పత్రాన్ని డైరెక్టర్ రాము అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు సోపేటి రామారావు, ధర్మవరపు శంకర్, దామర్ సింగ్ మహాలక్ష్మి, నౌపడ రామారావు, తామాడ ప్రసాదు తదితరులు ఉన్నారు.

బాల్యవివాహాలు నిర్మూలించేందుకు కృషి చేయాలి

- తహసిల్దార్ బి సత్యం

విశాలాంధ్ర-టెక్కలి:బాల్యవివాహాలునిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల రెవెన్యూ అధికారి బి సత్యం అన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం బాల్య వివాహం ముక్తి భారత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పిస్తూ బాల వివాహ ముక్తి భారత్ పై ప్రచారం చేయాలని అన్నారు. చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ -2006 చట్టంపై అవగాహన కల్పించాలని, పాఠశాలలు, గ్రామసభలు, అంగన్వాడి కేంద్రాలు, యువజన సంఘాలు, మహిళా సంఘాల ద్వారా బాల్య వివాహ దుష్పరినామాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రమాదంలో ఉన్న పిల్లలను రక్షించేందుకు చైల్డ్ లైన్ 1098 కు ఫోన్ చేయాలని, బాల్య వివాహం చేసుకోవడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, బాలికలకు రక్తహీనత, పౌష్టిక ఆహార లోపం, గర్భకాలపు అనారోగ్యాలు, శిశు మరణాలు సంభవిస్తాయని దీన్ని గమనించి తల్లిదండ్రులు బాల్య వివాహాలకు ప్రోత్సహించకూడదని సూచించారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై పూర్తి అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం రేణుక, సిడిపిఓ ఎస్ విద్య, వైద్య అధికారిని భాగ్యశ్రీ, ఏ ఎస్ ఐ కేశవరావు, గ్రామస్థాయి సీఎంపిఓస్, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, మహిళా కార్యదర్శిలు, ఏఎన్ఎంలు, అంగనవాడి కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెగులు ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-రణస్థలం:మండలంరణస్థలం పంచాయతీ బండిపాలెం గ్రామంలో సోమవారం రైతుభరోస కేంద్రం లో అర్హులైన రైతులకు యూరియా పంపిణీ చేసిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సరి అయిన సమయం లో వారి అవసరాలకు అనుగుణంగా ఎరువులు, రైతుభరోస వంటివి అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మురళీమోహన్, వల్ల రమణ, హరి, వార్డు మెంబర్లు లంక రామారావు, లంక రమణ, కరిమజ్జి రమణయ్య, మీసాల చినసత్యం, అప్పల నాయుడు జనార్ధన పంపురెడ్డి అప్పలనాయుడు, చంటి, అగ్రికల్చరల్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది రైతన్నలు స్థానిక పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-పలాస: పలాస మదర్ థెరీసా పాఠశాలలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు తండ్రి వజ్జ సూర్యనారాయణ వర్ధంతి సందర్భంగా సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వజ్జ బాబూరావు, మదర్ థెరీసా పాఠశాల కరస్పాండెంట్ వజ్జ గంగా భవాని మాట్లాడుతూ ప్రతీ ఏడాది సూర్యనారాయణ వర్ధంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమంతో పాటు దుస్తులు పంపిణీ చేస్తుంటామని చెప్పారు. తన తండ్రి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టేవారని, తాము కూడా సేవాకార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ఆర్ ప్రసాదరావు, జోగారావు కూర్మ రావు పిట్ట లక్ష్మణ రావు ఎస్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ కు అధికారుల డుమ్మా

పరిష్కారం కాని ప్రజా సమస్యలు

విశాలాంధ్ర-మందస:మందస తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమానికి పలు శాఖల అధికారులు రాకపోవడంతో గ్రీవెన్స్ వెల వెల పోయింది. తహసిల్దార్ మిస్క శ్రీకాంత్ సెలవు లో ఉండటంతో డిప్యూటీ తహసిల్దార్ కె. రామకృష్ణహాజరయ్యారు. ఈయనతో పాటు ఎంపీడీవో వై.వెంకటరమణ, వెలుగు ఏపిఎం పైడి కూర్మారావు ఐ సి డి ఎస్ స్థానిక సూపర్ వైజర్ రామలక్ష్మి మాత్రమే హాజరయ్యారు. మిగతా శాఖల నుంచి అధికారులు ఎవరూ హాజరు కాలేదు. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయాల్లో గ్రీవెన్స్ నిర్వహిస్తుంది. ఇక్కడ మాత్రం ప్రభుత్వం మార్గదర్శకాలు అమలు కాకపోవడంతో ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయానికి వచ్చి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తామన్న ప్రజలు సంబంధిత శాఖ అధికారులు లేకపోవడంతో వినతి పత్రాలు పట్టుకుని తిరిగి వెళ్ళిపోతున్నారు. ఇక్కడి పరిస్థితి ఘోరంగా ఉంది.స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి గ్రీవెన్స్ కు ప్రతి సోమవారం పూర్తిగా రానీ అధికారులకు ఫోన్లు చేసి కారణాలు అడిగి తెలుసుకుంటున్నారు. తప్పని సరిగా గ్రీవెన్స్ కి రావాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి కోరుతున్నప్పటికీ గ్రీవెన్స్ కి పూర్తిగా రాని అధికారులు ఖాతర చేయడం లేదు. దీంతో గ్రీవెన్స్ కార్యక్రమం నీరు గారి పోతుంది. గ్రీవెన్స్ కి రానీ అధికారులకు రాజకీయ అండదండలు ఉండటంతో గ్రీవెన్స్ కి పూర్తిగా డుమ్మా కొడుతున్నారు. దీని వలన ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదు. అంతే కాకుండా గ్రీవెన్స్ కి రానీ అధికారులు మందస మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సక్రమంగా రావడంలేదని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లాస్థాయిలో యునివర్సియల్ విద్యార్థుల ప్రతిభ

-కరస్పాండెంట్ కలమట చంద్రశేఖర్

విశాలాంధ్ర-మెలియాపుట్టి:విద్యార్థులకు విద్యాబోధనతో పాటు రామాయణ, మహాభారత, ఇతిహాస గ్రంధాలతోపాటు ఆటపాటల్లో సైతం వారికి శిక్షణ ఇచ్చి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే క్రమంలో చాపర లోనున్న యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఇటీవల కాలంలో కలింగపట్నంలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఐదు పథకాలను (బహుమతులను) సాధించారని ఆ స్కూల్ కరెస్పాండెంట్ కలమట చంద్రశేఖర్ సోమవారం నాడు తెలిపారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. వేదం ఇంటర్నేషనల్ ఏఐ అకాడమీ వారు శ్రీబుద్ధ స్కూల్, కళింగపట్నంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పెల్లింగ్ బీ కాంపిటీషన్స్ లో 17 పాఠశాలలో నుండి సుమారు 720 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేస్తునే, గ్రేడ్-7 విభాగంలో రాయల హర్షవర్ధన్ కు ప్రథమ బహుమతిని, గ్రేడ్-5 విభాగంలో సలాన వాసుదేవ్ కు ద్వితియ బహుమతి, గ్రేడ్-6 విభాగంలో మూగి మోక్షిత్ కు తృతీయ బహుమతి, లభించడంతోపాటు ఈ పోటీలలో తమ యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు పోలాకి జ్ఞానశ్రీ, కరుమోజు సోనాలిలకు కన్సోలేషన్ బహుమతులు సైతం సాధించారని చంద్రశేఖర్ తెలియజేస్తూనే బహుమతులు సాధించిన విద్యార్థులను, సిబ్బందిని అభినందిస్తూనే వారు బహుమతులు సాధించే దశగా కృషి చేసిన ఉపాధ్యాయులు భవిష్యత్తు కాలంలో ఇంకా ఎక్కువ విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొని ప్రతిభ సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఆయనతో పాటుగా ఉపాధ్యాయ సిబ్బంది ఉషారాణి, మురళి మోహన్ పాత్రో, దేవిపద్మావతి, సుదాన్షు, శివ, రాజకుమారి, శ్రావణి, స్వాతి, కల్పన ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ఏసుక్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయం



విశాలాంధ్ర-ఆమదాలవలస: ఏసుక్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నా రు. ఆమదాలవలసలో నిర్వహించు ఐక్య క్రిస్మస్ వేడుకల్లో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక టేనని, ఇతరులకు సహాయం కావడంలో ప్రతి ఒక్క రూ ముందుండాలని అన్నారు. యేసు సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలిపారు. శాంతి, ప్రేమ, సౌభ్రాత ృత్వం వంటి క్రిస్మస్ సందేశా లను అందరికీ చేరవేసేలా పనిచేయాలని పేర్కొన్నా రు. సమాజ అభివ ృద్ధిలో క్రైస్తవ సంఘం పాత్ర విశేషమని, అందరి మద్దతుతో ప్రాంత అభివ ృద్ధి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. క్రిస్మస్ వేడుకల కేక్ ను కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్షులు సంపద రావు మురళి, బోర గోవిందరావు, మొదలవలస రమేష్, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

మేజర్ పంచాయతీలో త్రాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-సంతబొమ్మాలి:సంతబొమ్మాలి మేజర్ పంచాయతీ పరిధిలోగల లక్ష్మీపురం, తెనిగీపెంట, అంట్లువరం గ్రామాలలో త్రాగునీటి సమస్య సోమవారం పరిష్కరించారు. లక్ష్మీపురంలో మోటర్ మరమ్మతులకు గురికాగా, అంట్లవరం తెనిగిపెంట గ్రామాలలో హ్యాండ్ బోర్లు మరమ్మతులకు గురయ్యాయి. సర్పంచ్ కళింగపట్నం లక్ష్మిఅప్పారావు, మండల డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాసరావు ద ృష్టికి స్థానిక ప్రజలు తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన సర్పంచ్ కార్యదర్శి సోమవారం సంబంధిత మెకానిక్లను రప్పించి సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టారు.

నిరుపయోగంగా కాలువలో చెత్త తొలగించే వాహనం

విశాలాంధ్ర-వలాన: పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం శానిటేషన్ విభాగంలో ఉన్న ఒక్కగానొక్క కాలువలో చెత్త తొలగించే వాహనం(బాబ్కార్ట్) కండిషన్ లో ఉన్నప్పటికీ కూడా కొత్తగా వచ్చిన కమిషనర్ ఈ.శ్రీనువాసులు వినియోగించటంలో విఫలం అవుతున్నారనే విమర్శలు వెల్లువత్తుతున్నాయి. ఇప్పటికే పురపాలక సంఘంలో ప్రస్తుత శానిటేషన్ పరిస్థితి అధ్వానంగా ఉండటమే కాకుండా, మురికి కాలువలన్నీ ఎక్కడికక్కడ నిండు కుండల్లా ఉండి, దుర్గంధాన్ని వెదజల్లుతూ, ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా మారింది.తక్షణమే బాబ్కార్ట్ వాహనమును వాడుకలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వాహనం ప్రస్తుతం 11వ వార్డు పల్లి వీధి చర్చి ఎదురుగా మౌనంగా ఉంది. అధికారులు స్పందించి ఈ వాహనాన్ని వాడుకలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన వై రామకృష్ణ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర-మెలియపుట్టి: ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను పరిష్కరించే దశగా క ృషి చేస్తానని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ఆదివారం మెలియాపుట్టి మండలంలో చాపర జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో 41 ఉపాధ్యాయ జిల్లా కౌన్సిల్ ఐక్యవేదిక సమావేశాన్ని ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవిందరావు మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదంటూనే పోరాటంతో దేన్నైనా సాధించగల మన్నారు. ఈ సభకు ఒక రాజకీయ నాయకునిగా కంటే ఒక యుటీఎఫ్ అభిమానిగా వచ్చానన్నారు. విద్యా వ్యవస్థకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేస్తూనే విద్యభివ ృద్ధికి క ృషి చేస్తుందన్నారు. అనేక అంశాలపై మాట్లాడారు. యుటిఎఫ్ సంఘ ప్రతినిధులకు 50 వేల రూపాయలను ఎమ్మెల్యే గోవిందరావు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు యుటిఎఫ్ సంఘ వివిధ హోదాలలో ఉన్న సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం ఆశయాలు కుఅనుగుణంగా పని చేస్తా

- హిరమండలం ఏ ఎం సి చైర్మన్ మామిడి రామకృష్ణ

విశాలాంధ్ర-హిరమండలం: రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొనెదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తున్నారు. ఆయన మార్గంలో నే నేనునా ప్రజానీకానికి సేవలు అందిస్తు న్నానని హిరమండలం మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి రామకృష్ణ వెల్లడించారు. ఈ సందర్భంగా మూడు మండలం లోని రైతులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. రానున్న స్థానిక సంస్థ ఎన్ని కల్లో జనసేన పార్టీ ఆదేశాలు మేరకు సర్పంచ్ కు గానీ ఎంపీటీసీ కి గానీ పోటీ చేస్తా నని చెప్పు కొచ్చారు. మొదటి గా ధనుపురంలోని వైద్యులు డా.. జి మల్లేశ్వర రావునాకు రాజకీయగురువు ఆయన ఆశీస్సులు తో సిపిఐ ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కమిటీ మెంబెర్ గా పనిచేసాను నాకు ఇద్దరు అబ్బాయి లు, సంతానం ఒక అబ్బాయి మామిడి శరత్ కుమార్ ఆర్మీ ఉద్యోగి కాగా, ఇంకో అబ్బాయి మామిడి బాబ్జి రాష్ట్ర తూర్పు కాపు సంఘం యూత్ స్టేట్ కో ఆర్డినేటర్ గా ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేదలకు ఆసరా

ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం.అశోక్

విశాలాంధ్ర-కవిటి:ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదలకు ఆసరా కలుగుతుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం.అశోక్ అన్నారు. ఈ మేరకుసోమవారం రామయ్యపుట్టుగలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. మాగుపల్లి.వినాయక్, ఎన్. బాల రాజు,నంగారు.త్రినాథ్,శంకరరావు పాణిగ్రహి, పురియా.పరీక్షితో లకు ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వారికి ఆర్థిక సహాయం చేసేందుకు క ృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బి.మణిచంద్ర ప్రకాష్,రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు, జెడ్ఆర్యుసిసి సభ్యులు, రంగా రౌల్లో, బాసుదేవ్ రౌల్లో, భీమారావు రౌల్లో, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎ పి టి ఎఫ్ఉపాధ్యాయులు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-హిరమండలం: మండలంలో ని ఉపాధ్యాయులు సంఘం ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎంపియుపి పాఠశాల శుభలయ లో సోమవారం ఎన్నిక కావడం జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులుగా కింది వ్యక్తులు ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులు గా అగదల సింహాచలం, ప్రధాన కార్యదర్శి నివగాన మురళీధర్ రావు ఉపాధ్యక్షులుగా బి రమేష్ మహిళా ఉపాధ్యక్షురాలుగా గంగేశ్వరి, కె ఆర్ ఎస్ శాస్త్రి, జిల్లా కౌన్సిలర్లుగా ముద్దాడ వేణుగోపాలరావు, డి రమేష్, పి చక్రధర్ జి రమేష్ బి వి ఎస్ ఏ నాయుడు,గౌరవ అధ్యక్షులుగా కే సింహాచలం మాస్టర్ ఎన్నిక కాబడ్డారు. కార్యదర్శులుగా కె నారాయణ రావు, ఎస్పీ జ్యోతి అల్లాడ సురేష్ ట్రెజరర్ జి శ్రీనివాసరావు ఆడిట్ కమిటీ సభ్యులుగా పి చిట్టి బి ప్రతాప్ ఎస్ అనిల్, సిపిఎస్ విభాగం కార్యదర్శిగా కిట్టలపాడు రమేష్ ఎన్నిక కాబడ్డారు.ఎన్నికల అధికారిగా రాష్ట్ర కౌన్సిలర్ ఈ శాంతారామ్ మాస్టర్ విరుత్యూల్ గా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇంకా అప్పలస్వామి, బి జగన్ ఎల్ జనార్ధన్ పాల్గొనడం జరిగింది.

ఎరువుల విక్రయాల్లో తేడాలు వస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - సోంపేట: ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో విక్రయాలవిషయంలోనిబంధనలకుభిన్నంగా ఎటువంటి తేడాలు ఉన్న కఠిన చర్యలు తప్పవని పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం రామారావు, సోంపేట మండల వ్యవసాయ అధికారి బి నరసింహమూర్తి హెచ్చరించారు. పట్టణంలో సోమవారం పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధిక ృత ఎరువుల డీలర్లు ఎరువుల విక్రయాలు, నిల్వ రికార్డుల నిర్వహణ, అమ్మకం ధరలు మొదలైన విషయాలలో పారదర్శకత పాటించాలని సూచించారు.

సిఐ రామకృష్ణకు సన్మానం

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ పోలీసు స్టేషన్ సిఐ వై రామకృష్ణ నూతనంగా భాద్యతలు చేపట్టడంతో సోమవారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. సిఐను మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో తెలుగు దేశం పార్టీ పలాస మండల అధ్యక్షులు కుత్తుం లక్ష్మణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతోష్ రామ్ నాయుడు, పలాస పిఎసిఎస్ అధ్యక్షులు వంకల కూర్మారావు, తెలుగు యువత మండల అధ్యక్షులు కిక్కర డిల్లీరావు, పలాస పిఎసిఎస్ డైరెక్టర్ రఘు పాత్రుని సుధాకర్, కొర్రాయి మంత్ర,బమ్మిడి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

భారత్ స్వదేశ ప్రతిజ్ఞ

బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం

విశాలాంధ్ర-కొత్తూరు: పార్టీ మండల అధ్యక్షులు తప్పనిసరిగా వ్యాపారులు, దుకాణదారుల దగ్గరకు వెళ్లి స్వదేశీ కార్యక్రమం యొక్క ప్రతిజ్ఞ పత్రం, స్టికర్లు పంపిణి కార్యక్రమం తప్పకుండ నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు అన్నారు ఇదే కాక మండల అధ్యక్షులు మండలం లో ఇప్పటివరకు ఎన్ని పోలింగ్ బూత్ లు పూర్తి చేసారో పోలింగ్ బూత్ సంబందించిన బూత్ అధ్యక్షుడు ఫోన్ నెంబర్, పోలింగ్ బూత్ లో ఉన్న మన్ కి బాత్ ప్రముకుల ఫోన్ నెంబర్ లు మండల వాట్సాప్ గ్రూప్ లో ఉండాలి గమనించాలాన్నారు .మండల అధ్యక్షులు తప్పనిసరిగా ఆత్మనికర్ భారత్ కార్యక్రమం సాయంత్రం నుండి చెయ్యగలరు.మీకు ప్రతిజ్ఞ పత్రాలు, స్టికర్లు లేనియెడల వెంటనే ఈ కార్యక్రమ జిల్లా కన్వీనర్ లకు కాల్ చెయ్యాలి అని బీజేపీజిల్లా అధ్యక్షులు సిరిపురం అన్నారు

1.60రూ లక్షలు అపరాధ రుసుం వసూలు

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు మండలంలో సోమవారం నిర్వహించిన వాహనాలు తనిఖీలో వాహన చోదకులు నుంచి రూ. లక్ష 60 వేలు అపరాధ రుసుం వసూలు చేసినట్లు కాశీబుగ్గ ఎస్సై నరసింహమూర్తి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో 16 మంది నుంచి లక్ష 60 వేలు అపరాధ రుసుం వసూలు చేయడం జరిగిందని చెప్పారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన మరో 12 మంది నుంచి రూ. 12 వేలు అపరాధ రుసుం వసూలు చేశామన్నారు.

ముసాయిదా ప్రతులు దహనం

విశాలాంధ్ర-పలాస: సీడ్స్ బిల్ 2025 ఫెడరల్ హక్కులను అణగదొక్కే, ఆహార భద్రత, విత్తన స్వావలంబనను నాశనం చేసే సీడ్స్ బిల్ ను, అదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లను బలవంతంగా బిగించడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తెప్పల అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పలాస మండలం మాకన్నపల్లి సచివాలయం వద్ద ముసాయిదా ప్రతులను దహనం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రామాలలో సీడ్స్ బిల్ 2025 ముసాయిదా ప్రతులను దహనం చేయాలన్న పిలుపు మేరకు దహనం చేయడం జరిగిందని చెప్పారు. విత్తన చట్టం సీడ్స్ బిల్ 2025 ముసాయిదా, పాత సీడ్స్ యాక్ట్ 1966 స్థానంలో కొత్త చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిపాదించిన సీడ్స్ బిల్ 2025ను తీవ్రంగా ఖండిస్తూ, ఇది భారత విత్తన రంగంపై బహుళజాతి సంస్థల కార్పొరేట్ ఆధిపత్యాన్ని నెలకొల్పడానికి తీసుకొచ్చిన ప్రతికూల చట్టమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చౌకగా నాణ్యమైన విత్తనాలను సమయానికి సరఫరా చేస్తామని ఇందులో ఎలాంటి గ్యారెంటీ లేదన్నారు. ఆహార భద్రత, రైతుల ఆర్థిక భద్రత లాభదాయకమైన వ్యవసాయం అనే భావనకు విఘాతం కలుగుతుందన్నారు రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక 2025 విత్తన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సైన దేశయ్య, రాపాక చిన్నారావు, బి ప్రసాద్ రావు, బి దుర్యోధన, టి రాజు జె కొండలరావు, ఎం అప్పలస్వామి బి వీరస్వామి, జి నీలకంఠం, బి మాధవరావు మహిళా రైతులు బత్తిని చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలకు బియ్యం కొరత

గిరిజన సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఆకలి కేకలు బియ్యం సరఫరా చేయడంలో పౌర సరఫరాల శాఖ నిర్లక్ష్యం

విశాలాంధ్ర-మందస: మందస గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ హాస్టళ్లకు గిరిజన బాలురు బాలికల ఆశ్రమ పాఠశాలలకు విద్యార్థుల తిండి కోసం పౌరసరఫరాల శాఖ సరఫరా చేయాల్సిన బియ్యం సకాలంలో చేయకపోవడంతో సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల నుంచి ఆకలి కేకలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ కార్యాలయం పరిధిలో మందస.. సోంపేట. కంచిలి. పలాస.. నందిగాం.. మండలాల్లో 18 గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉన్నాయి. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు అన్నం వండడానికి బియ్యం కొరత వెంటాడుతుంది. ఈ పాఠశాలలకు పలాస కేంద్రంలో ఉన్న సివిల్ సప్లై గోడౌన్ నుంచి ప్రతి నెల ఒకటో తేదీ నాటికి బియ్యం సరఫరా జరగాలి కానీ సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం కారణంగా బియ్యం సరఫరా ప్రతినెల సక్రమంగా జరగడం లేదు. ఈ నెలలో నేటి వరకు ఆశ్రమ పాఠశాలలకు బియ్యం సరఫరా జరగలేదు. ఇదే పరిస్థితి ప్రతి నెలలో ఆనవాయితీగా ఉంటుందని ఆశ్రమ పాఠశాలల యాజమాన్యాలు అంటున్నారు. ప్రస్తుతం ఆశ్రమ పాఠశాలల్లో బియ్యం పూర్తిగా నిలువలు లేవు. దీంతో కొన్ని ఆశ్రమ పాఠశాలల్లో అన్నం విద్యార్థుల కోసం పూర్తిగా వండటం మానేశారని ప్రచారం జరుగుతుంది. డిప్యూటీ వార్డెన్ లు బియ్యం బయట మార్కెట్లో కొనుగోలు చేయాలంటే అధిక ధరలకు కొనుగోలు చేయాలి.ఐటిడిఏ ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.గతంలో జిసిసి ద్వారా సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు ప్రతినెల బియ్యం సరఫరా అయ్యేవి. ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు పలాస సివిల్ సప్లై గోడౌన్ నుంచి బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం సివిల్ సప్లై గోడౌన్ కు బియ్యం సరఫరా అప్పగించడంతో బియ్యం సరఫరా లో ఈ శాఖ అధికారులు నిర్లక్ష్యం కారణంగా బస్తాల్లో ఒక్కొక్క క్వింటా బియ్యం బస్తాకు 20 కేజీల బియ్యం తక్కువగా ఇస్తున్నారని అంటున్నారు.బియ్యం బస్తాలకు ఇనుప బాకులతో సివిల్ సప్లై గోడౌన్ ఇనుప కడ్డీతో పొడిచి బియ్యాన్ని దొంగలిస్తున్నారని ప్రచారం జరుగుతుంది.సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు సకాలంలో బియ్యం కిరాణా సరుకులు ప్రతినెల సకాలంలో సమయ పాలన పాటించకపోవడంతో గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి

- పోలీసు ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమానికి 62 వినతులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కారం కార్యక్రమంలో లో స్వీకరించే ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహించకుండా, త్వరితగతిన ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపి అర్జీదారులు సంతృప్తి పొందేలా పూర్తి స్థాయిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి 62 మంది ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి,పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా వృద్దులు వికలాంగుల అర్జీ దారులు తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర - కవిటి : సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించే బాధ్యత కార్యదర్శులదేనని ఎంపీడీఓ బి.వి.ఎస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం కవిటి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎల్.త్రినాథ్ ఆధ్వర్యంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సమయపాలన పాటించని వారిపై వెంటనే చర్యలు తీసుకోవడం

జరుగుతుందని అన్నారు. అలాగే సచివాల యాలు ద్వారా ప్రజలకు అందిస్తున్న పథకాలు, వివిధ అభివ ృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరి గింది. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో వై.వరప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా విమానాల రద్దుతో గందరగోళం

- వైమానిక రంగం పతనం మంత్రి నిర్లక్ష్యమే
- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : దేశ విమానయాన రంగంలో నెలకొన్న సంక్షోభంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఏపీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కేంద్ర పౌర విమానయాన శాఖపై తీవ్రస్వరంతో ధ్వజమెత్తారు. వందలాది విమానాలు రద్దై దేశ వ్యాప్తంగా ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. సంబంధిత మంత్రిత్వ శాఖ పరిస్థితిని ముందే అంచనా వేయలే కపోవడం ఘోర నిర్లక్ష్యమని ఆయన మండిపడ్డారు. సోమవారం తన నివాసంలో మీడియాతో తమ్మినేని మాట్లాడారు. ఇది యాద ృఛికే సమస్య కాదని, పూర్తి గా నిర్వాహక వైఫల్యం అన్నారు. విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, నిర్వహిస్తున్న శాఖపై పట్టు లేకపోవడం, అవగాహన లేకపోవడం వంటివి,ఈ సంక్షోభానికి కారణాలుగా చెప్పవచ్చన్నారు.దేశీయ విమానాల రవాణాలో 60 శాతం వాటా కలిగిన ఇండిగో ఒక్కసారిగా 2,100 పైగా విమానాలు రద్దు చేయడంతో దేశవ్యాప్తంగా భారీ గందరగోళం ఏర్పడిందన్నారు కొన్ని రోజులు వరుసగా రోజుకు వెయ్యికి పైగా విమానాలు రద్ద వ్వడంతో వేలాది ప్రయాణికులు

ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన అత్యవసర ప్రయాణాలు నిలిచిపోయాయన్నారు. గంటల తరబడి క్యూలు, రీఫండ్‌లలో ఆల స్యం, టికెట్ ధరలు 3-5 రెట్లు పెరిగి భారం పెరగటం బాధాకరమన్నారు పైలట్ కొరత కొత్త ఎఫ్ డి పి ఎల్ నియమాలు, డీజీసీఏ అమలు చేసిన కొత్త విశ్రాంతి సమయ నిబంధనలకు అనుగుణంగా వ్యవస్థను మార్చడంలో ఇండిగో సంస్థ సరైన ప్రణాళిక, ముందు చూపు లేకపోవడంతోనే పైలట్ల కొరత తీవ్రతరం అయిందన్నారు. డీజీసీఏ లో 53శాతం వరకు పోస్టులు ఖాళీ ఏర్పడ్డాయన్నారు. బిసిఏ ఎస్, ఏఏఐ లో కూడా సిబ్బంది కొరత ఏర్పడటం విమానయాన సంస్థ యొక్క పనితీరుకు నిదర్శనం ఎద్దేవా చేశారు. భద్ర తా తనిఖీలు, ఇంజిన్ పరిశీలన, పైలట్ లైసెన్సింగ్ వంటి కీలక వ్యవస్థలు బలహీనపడటానికి ఇది ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. పి అండ్ డబ్ల్యు ఇంజిన్ సమస్యలతో దేశ ఫ్లీట్‌లోని 15-20 విమానాలు నేలకొరిగాయని గుర్తు చేశారు. ఫ్లైట్స్ సామర్థ్యం బలహీనపడిందనటానికి ఇది నిద ర్శనం అన్నారు. ప్రభుత్వం వైమానిక రంగాన్ని నడ పలేకపోతోందని, ఇటువంటి చర్యలు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం యొక్క విమానయాన రంగం అపహాస్యం పాలవుతుందన్నారు. టికెట్ ధరలు అమాంతం పెరిగినా, ఫేర్ కంట్రోల్ విధించడంలో వైఫల్యం కొట్టుకొచ్చినట్లు కనిపిస్తుందన్నారు.ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నాకే సమావేశాలు పెట్టడం అంటే ఇది రియాక్టివ్ అడ్మినిస్ట్రేషన్ అని తమ్మినేని మండిప డ్డారు.దేశ ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో దెబ్బతి న్నా,కేంద్రమంత్రి స్పందన లేకపోవడం బాధాకరం అన్నారు విమానయాన రంగం పెరుగుతున్నా, దానికి అనుగుణంగా భద్రతా, పర్యవేక్షణ వ్యవస్థలు బలో పేతం కాకపోవడం పెద్ద ప్రమాద సంకేతమని తమ్మి నేని హెచ్చరించారు.కనీస పర్యవేక్షణా చేయలేని మంత్రిత్వ శాఖ వల్లే విమానయాన రంగం ఈ స్థాయిలో అవమానానికి గురైందని ఆయన అన్నారు.

బీఆర్ఏయూలో మిగులు సీట్ల భర్తీకి నేటి నుంచి స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలోని ఆర్ట్స్, సైన్స్ కళాశాలల్లో రెండు విడతల్లో కౌన్సెలింగ్లో భర్తీకాగా మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య తెలి పారు. ఆర్ట్స్ కోర్సులకు సంబంధించి ఇంగ్లీషు, తెలుగు, జర్నలిజం, సోషల్ వర్క్, ఎంఎల్ఐఎస్సీ, రూరల్ డెవలప్మెంటు, ఎకనామిక్స్, ఎంకాం, ఎంఈడీ కోర్సుల్లో జనరల్, ఈడబ్ల్యూఎస్ కేటగిరీల్లో మొత్తం 201 సీట్లు ఖాళీగా ఉన్నట్టు చెప్పారు. సైన్స్ కోర్సులకు సంబంధించి బయోటెక్నాలజీ, మైక్రో బయోలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ, అనలెటిక్ కెమిస్ట్రీ, ఫిజిక్స్, మేథమెటిక్స్, అప్లైడ్ మే థమెటిక్స్ కోర్సుల్లో 56 సీట్లు ఖాళీ ఉన్నట్టు చెప్పారు. పీజీ సెట్ రాసిన వారు రూ.500, సెట్ రాయనివారు రూ.800లు రిజిసే షన్ ఫీజు చెల్లించాలన్నారు. ఎంఏ ఫిలాసఫీ, జియో ఫిజిక్స్, జియాలజీ కోర్సుల్లో జీరో అడ్మిషన్లు కావడంతో ఈ కోర్సుల్లో ప్రవేశాలు నిలిపివేశారు. ఆసక్తి గల. విద్యార్థులు సంబంధిత ధృవపత్రాలతో హాజరుకావాలి. స్పాట్ అడ్మిషన్లో సీటు పొందినవారికి ఎటువంటి ఉపకార వేతనాలు ఉండవన్నారు.

క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు

69వ అంతర పాఠశాల గ్రిగ్స్ క్రీడాపోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కూన

విశాలాంధ్ర - ఆమదాలవలస : క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని రాష్ట్ర పీయూసీ చైర్మన్, ఆమదాల వలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస పట్ట ణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 69వ అంతర పాఠశాలల బాల, బాలికల గ్రిగ్స్ క్రీడా పోటీ లను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఆరో గ్యవంతమైన జీవ,నశైలి, సమగ్రమైన వ్యక్తిత్వ వికా సానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం క ృషి చేస్తోం దని తెలిపారు. పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన వందలాది మంది బాల, బాలికలు పాల్గొంటుండగా, నిర్వాహకులు క్రీడల విజయవంతమైన నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్

ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : విద్యార్థి దశ చాలా గొప్పదని, విద్యార్థి జీవితంలో తోటి వారితో సక్యతతో మెలగడంతో పాటు పోటీ పడి విజయాలు సాధించడం ద్వారా ఎదుటి వారితో మెలిగే విధానం, అపజయాలను విజయాలుగా మార్చుకునే విధానాలు అలవడతాయని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలో సురంగి రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గ్రిగ్స్ ప్రారంభోత్సవ పోటీలకు ముఖ్య అతిధిగా హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి 16వ నియోజకవర్గ స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను ప్రారంభించారు. డెప్యూటీ డి.ఈ.ఓ విలియమ్స్, ఎం.ఈ.ఓలు కె. అప్పారావు, విశ్వనా థంలతో కలిసి జాతీయ, క్రీడా పతాకాలను ఆవిష్కరించారు. నియోజకవర్గంలో సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం మండలాల్లో వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు కవాతుతో అందించిన సెల్యూట్లకు ప్రతిగా స్పందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతు విద్యార్థులు చదువుతో సమానంగా క్రీడల పట్ల శ్రద్ధ వహించాలని, తద్వారా ఉజ్వల భవిష్యత్ సాధ్యమని అన్నారు. క్రీడాంశాల్లో విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రాధాన్యతగా శిక్షణ అందివ్వాలని, ఇక్కడి విద్యార్థులు జాతీయ స్థాయిలో రావాలని ఆకాంక్షించిన ఆయన, క్రీడాభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తానని ఉద్ఘాటించారు. మగపిల్లలకు దీటుగా ఆడపిల్లలు కూడా క్రీడల్లో రాణిస్తుండటంతో అభినందనీయమని, వారికి ప్రత్యేక తర్ఫీదుతో ఉత్తమ క్రీడాకారిణులుగా తీర్చిదిద్దాలని అన్నారు. రూ॥2 కోట్ల నిధులు మంజూరుతో గతంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేసినా, కొన్ని అవాంతరాలతో పనులు సగంలోనే నిలిచాయని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధి, వివిధ రంగాల్లో విద్యార్థుల ఉన్నతికి ప్రాధాన్యత ఇస్తుందని, ఆ క్రమంలో ఇటీవల మరలా సురంగి రాజా మైదానాన్ని పరిశీలించి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందని అన్నారు. త్వరలో పూర్తి స్థాయి అనుమతులతో క్రీడాకారులకు అనుకూలంగా ఉండే మైదానాన్ని అత్యంత సుందరంగా తీర్చుదిద్దుతానని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పలు పాఠశాలల విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు, మండపల్లి పాఠశాల విద్యార్థుల యోగా విన్యాసాలు, కోలాటంలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు మండలాల నుంచి 750 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మొదటి రోజు బాలికలకు కబడ్డీ, ఖో..ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, బాలురకు రన్నింగ్, షాట్‌పుట్, లాంగ్ జంప్, హై జంప్, డిస్క్ జావిలెన్ త్రో పోటీలు నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో తహశిల్దార్ ఎన్. వెంకట్రావు, ఎమ్పీడిఓ ప్రభాకర్, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండా శంకర్, ఏ.ఎం.సి చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, పి.ఏ.సి.ఎస్. అధ్యక్షుడు పెదిని బాబ్జి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన ప్రతినిధి దాసరిరాజు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పి. తవిటయ్య, నందిగాం కోటి, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక సమస్యలు పరిష్కరించండి

బీజేపీ మండల అధ్యక్షులు జర్జాన రాంజీ

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని తొలుసూరుపల్లి పంచాయితీ సైనిక్ నగర్ సమీపంలో ఉన్న స్మశాన వాటిక సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్డీఓ కృష్ణమూర్తి కి సోమవారం బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ డైరెక్టర్ జర్జన రాంజీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ సైనిక్ నగర్ సమీపంలో ఉన్న స్మశాన వాటికలో కొన్ని సంవత్సరాలు నుండి అభివ ృద్ధి కాక ఉండిపోయిందని తెలిపారు. అందులో సైనిక్ నగర్, ఎన్టీఆర్ నగర్, శ్రీనివాస నగర్ కాలనీలకు సంబంధించిన మ ృతి చెందిన వారికి అక్కడే అంతక్రియలు జరుగుతాయని తెలిపారు. అయితే స్మశాన వాటికలో పూర్తిగా ముళ్లపొదలు చెత్తాచెదారంతో నిండి పెరిగిపోయిందని, రాత్రి సమయాలలో అక్కడ వెచ్చలవిడిగా మద్యపానం అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సమస్యపై తమరు స్పందించి చెత్తాచెదారాన్ని తొలగించి ప్రహరీ రక్షణ గోడ నిర్మించాలని, ఆ స్థలంలో ఒక బోరు వేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ శాసన పూరి శీను, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, ఒడిసి బాబూరావు పాల్గొన్నారు.

ఘనంగా ముప్పిడి సురేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - లావేరు : లావేరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముప్పిడి సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, విజయవాడలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు, టీడీపీ జోనల్ కోర్డునేటర్ పి శ్రీనివాసురెడ్డి మరియు పలువురు నాయకులు ఫోన్లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎచ్చెర్ల ఏ ఎంసీమాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర,మాజీ ఎంపిపి మీసాల వెంకటరమణ, మాజీ జడ్పీటిసిలు పి మధుబాబు, అర్ ప్రకాసురావు కెక్ కోసి శాలువా పులబొకేలతో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. పలుచోట్ల రోగులకు పళ్ళు స్వీట్లు పంపిణీ చేశారు. పలు అనాథ శరనాలయాల్లో అన్నదాకార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమంలో బుడతావలస ఎంపిటిసి ముల్లు సాయి, గొర్లె శ్రీనివాసురావు, నడిమింటి చార్లెస్, దారపురెడ్డి కూర్మారావు, ముప్పిడి మురళీమోహన్, మజ్జి రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.